క్లుప్తంగా

విద్యార్థుల ప్రతిభ

• సోషల్ టాలెంట్ టెస్ట్‌లో..

రఘునాథపాలెం: మండలస్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో రఘునాథపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినులు డి.యోక్షిత, కె.కమల ప్రతిభ చాటుకుని త్వరలో జరిగే జిల్లాస్థాయిలో పాల్గొననున్నట్లు పాఠశాల హెచ్ఎం ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు.అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ శ్రీలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

• రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో..

నేలకొండపల్లి: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని బోదులబండకు చెందిన గండారపు వెంకటసాయి ఎంపికయ్యాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న ఆయన 5 కి.మీ. క్రాస్ కంట్రీ రేస్‌లో మూడో స్థానం సాధించగా జార్ఖండ్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వెంకటసాయి ఖమ్మంలోని నయాబజార్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుండగా కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల సత్యనారాయణ అభినందించారు.

తహసీల్ వద్ద ధర్నా

నేలకొండపల్లి: మండలంలోని సదాశివాపురంలో తన పూర్వీకులు భూమి పక్కనే ఉన్న పోరంబోకు స్థలంలో సాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ నాగేంద్ర మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

'నాణ్యమైన భోజనం అందించడం లేదు'

కామేపల్లి: మండలంలోని గోవింద్రాలబంజర హైస్కూల్ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు మంగళవారం ఆరోపించారు. నాణ్యమైన భోజనం అందించాలని కోరితే ఇలానే పెడతామని ఇష్టమైతే తిన్నండి లేదంటే వదిలేయండి అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హెచ్ఎం నాగేశ్వరరావు వివరణ కోరగా.. నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన వర్కర్లను మందలించానని, ఈ విషయాన్ని ఎంఈఓ, ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ కడారి రవీందర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు బంధుత్వాల విలువ తెలియచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ నిధిరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నిందితుడి రిమాండ్

తిరుమలాయపాలెం: మండలంలోని అజ్మీరా తండా పరిధి బొర్సగడ్డతండాలో అక్రమంగా నిల్వ చేసిన వంద క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్న విషయం విదితమే. ఈ ఘటనలో ప్రధాన నిందితుడైన పిండిప్రోలుకు చెందిన మడికంటి శంకర్‌ను మంగళవారం అరెస్టు చేసి కోర్టు ఆదేశాలతో రిమాండ్‌కు తరలించారు. కాగా, ఆయన అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తూ పలుమార్లు పట్టుబడ్డాడని పోలీసులు తెలిపారు.

'నయా' జోష్..

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌లు, స్వీట్లు, రంగులు కొనుగోలు చేశారు. ఇళ్ల ముందు ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. స్వీట్ షాపులు, బేకరి, వైన్ షాపులకు జనం పోటెత్తగా రద్దీ నెలకొంది. దీంతో హోటళ్లు, హాస్టళ్లు, వీధులన్నీ సందడిగా మారాయి. – స్టాఫ్ ఫొటోగ్రాఫర్



గర్ల్స్ హాస్టల్‌లో న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ కేరింతలు



ఖమ్మంలో కిటకిటలాడిన బేకరీ



రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు



బిర్యానీ సెంటర్ వద్ద జనం



వీడీవోస్ కాలనీలో ముగ్గులు వేస్తున్న యువతులు



లిక్కర్ మార్ట్‌లో మద్యంప్రియులు..

విద్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు

నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. ఈ ఏడాది అందరికీ కలిసి రావాలని ఆకాంక్షించారు. – సాక్షి నెట్‌వర్క్



రెజొనెన్స్ శ్రీనగర్‌లో నూతన సంవత్సర వేడుకల్లో డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి



ఖమ్మంఅర్బన్: బొమ్మ కాలేజీలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ రాజేశ్వరరావు, తదితరులు

ఆటలతో ఒత్తిడిని అధిగమించవచ్చు..

రఘునాథపాలెం: విద్యార్థులు చదువుతో పాటు ఆటలు కూడా భాగం చేసుకుంటే ఒత్తిడిని అధిగమించవచ్చని అసిస్టెంట్ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ విద్యార్థులకు సూచించారు. మంగళవారం రఘునాథపాలెం మైనారిటీ బాలికలు-1 పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమైబోర్డు పరీక్షల్లో రాణించేందుకు సూచనలు, మార్గదర్శకాలు అందించారు. 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల కోసం పియానో, గిటార్‌లను బహుమతిగా ఇచ్చారు. ఈమేరకు ప్రిన్సిపాల్ ఎంఏ అరుణకుమారి, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.



సూచనలు చేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

• బార్ అసోసియేషన్, ఐలు ప్యాకెట్, ఐఏఎల్ నూతన క్యాలెండర్లు..

ఖమ్మం లీగల్: బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యాన బార్ అసోసియేషన్, ఐలు ప్యాకెట్ క్యాలెండర్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గం, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, ఐలు నాయకులు మందడపు శ్రీనివాసరావు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే కోర్టు ప్రాంగణంలో ఐఏఎల్ నూతన కోర్టు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ గౌరవ సభ్యుడు పోట్ల మాధవరావు, ఐఏఎల్ అధ్యక్షుడు షేక్.లతీఫ్, కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, పి.అమర్‌చంద్, పి.పట్టాభి, ఐఏఎల్ కార్యవర్గ సభ్యులు సీనియర్, జూనియర్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

• యూటీఎఫ్ క్యాలెండర్లు..

కూసుమంచి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను మంగళవారం ఎంఈఓ రాయల వీరస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మందవ నర్సయ్య, మండల బాధ్యులు శ్రీనివాసరాజు, నాగలక్ష్మి, బాబురావు, వీరబాబు, రమాదేవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

దర్యాప్తు చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: కిష్టాపురం ఎస్సీ గురుకులంలో ఇంటర్ విద్యార్థి సాయివర్ధన్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యాన మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.లక్ష్మణ్, వి.వెంకటేష్‌లు మాట్లాడగా.. జిల్లా నాయకులు శ్రీనివాస్, ప్రసాద్, అశోక్, అనిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు పోరాటాలు

ఖమ్మంఅర్బన్/ఖమ్మంమామిళ్లగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కోసం ప్రజలను సమీకరించి ఉధృతంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అన్నారు. మంగళవారం వడ్డేపల్లి నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఖానాపురం హవేలీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, పార్టీ హవేలి కార్యదర్శి దొంగల తిరుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం పాలకమండలి ప్రమాణ స్వీకారం

కూసుమంచి: కూసుమంచిలోని కాకతీయుల కాలం నాటి శివాలయం (రామలింగేశ్వర స్వామి దేవస్థానం) నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం మంగళవారం ఆలయంలో నిర్వహించారు. కమిటీ చైర్మన్‌గా రేలా ప్రదీప్‌రెడ్డి, సభ్యులుగా నాగపూరి తిరుపతిరావు, కందుల వీరబాబు, చెన్ను రవి, నెల్లూరి జ్యోతి, హలావత్ రెడ్యా నాయక్, మకరబోయిన రమేష్‌తో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా అర్చకుడు శేషగిరిశర్మ నియమితులయ్యారు. వారిచే దేవాదాయశాఖ ఖమ్మం డివిజన్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఏసీపీ సాధు వీరప్రతాప్‌రెడ్డి, ఆలయ ఈఓ కాముని శ్రీకాంత్‌తో పాటు చెన్నామోహన్, ఉపేందర్, ఎండీ హఫీజుద్దీన్, దామోదర్‌రెడ్డి, వీరభద్రం, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఖమ్మంక్రైం: నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా బాధ్యతలు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన షేక్ గౌస్‌పాషాను సీపీ సునీల్‌దత్ మంగళవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గౌస్‌పాషా తన సుదీర్ఘ కాలంగా బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్‌కుమార్, ఆర్ఐ కామరాజు, సురేష పోలీస్ అసోసియేషన్ జానీమియా పాల్గొన్నారు.

సీఈకి వీడ్కోలు..

ఖమ్మంఅర్బన్: జిల్లా జలవనరుల శాఖ సీఈగా ఉన్న విద్యాసాగర్ మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా సీఈ కార్యాలయంలో జిల్లాలోని పలువురు ఇంజనీర్లు కలిసి వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఎస్ఈ మంగళపుడి వెంకటేశ్వర్లు, ఈఈలు అనన్య, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

సాయిరాం ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



విజయసంకేతం చూపిస్తున్న వైద్యులు

ఖమ్మంవైద్యవిభాగం: అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి బాలుడి ప్రాణాలు కాపాడామని ఖమ్మంలోని సాయిరాం యాజమాన్యం జంగాల సునీల్‌కుమార్, జంగాల స్వాతి, జంగాల శ్రీధర్ తెలిపారు. ఆస్పత్రిలో మంగళవారం వారు మాట్లాడుతూ భద్రాచలానికి చెందిన 13ఏళ్ల బాలుడు కడుపు నొప్పితో బాధపడుతూ నవంబర్ 28న ఆస్పత్రిలో చేర్పించగా.. ఇక్కడి వైద్యులు నాగార్జున, సునీల్‌కుమార్ పరీక్షించి బాలుడి కడుపులో పేగులు బ్లాక్ అయ్యి, యాసిడ్ లంగ్స్‌లో చేరినట్లు గుర్తించారు. ఈనేపథ్యాన డాక్టర్ తరుణ్ ఆధ్వర్యాన ఆరు గంటల పాటు శ్రమించి శస్త్రచికిత్స చేశాక 25 రోజుల తర్వాత డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు. ఈమేరకు బాలుడి తల్లిదండ్రులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఖమ్మం అంబేడ్కర్‌భవన్‌లో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఈనెల 3న ఖమ్మం అంబేడ్కర్ చౌరస్తాలో మాదిగ కళా చైతన్య రథాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, 6న ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంగా జిల్లా సదస్సులు ఉంటాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో గిద్దె రామ నరసయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, బచ్చలకూర వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, తూరుగంటి అంజయ్య పాల్గొన్నారు.

స్వయం పాలనా దినోత్సవం

కూసుమంచి: పాలేరులోని వివేకానంద పాఠశాలలో మంగళవారం స్వయం పాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించగా.. కొందరు విద్యార్థులు మంత్రులుగా, జిల్లా అధికారులుగా, మీడియా ప్రతినిధులుగా ఆకట్టుకున్నారు. పాఠశాల వ్యవస్థాపకులు మురళయ్య, ప్రిన్సిపాల్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

పోరాడే కార్మికులకు అండగా ఉందాం

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యుత్‌రంగంలో ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ విద్యుత్ కార్మికులు, ఇంజనీర్లు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా మంగళవారం ఆర్టీసీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ ఖమ్మం రీజియన్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండు మాధవరావు, కార్యదర్శి పిట్టల సుధాకర్‌లు మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాల్లోని విద్యుత్ కార్మికుల పోరాటాన్ని అణచివేయాలని చూస్తే తాము సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కమిటీ అధ్యక్షుడు పగిళ్లపల్లి నరసింహారావు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు గడ్డం వెంకటయ్య, సిరిపురపు సీతారామయ్య, బుడిగం శ్రీను, ఎండీ గౌస్ పాషా, సీతమ్మ, స్వరూపరాణి, రమణకుమారి, కిరణ్, యాకూబ్‌బీ, లాజర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

'త్రివేణి' విద్యార్థికి అభినందనలు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ (ఎన్‌సీఎస్‌సీ) పోటీల్లో తమ విద్యార్థి ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థి డార్విన్ బాలాజీ, గైడ్ టీచర్ సుబ్బారావులను అభినందించారు. వీరు ఈ నెల 3వ తేదీ నుంచి 6 వరకు భోపాల్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రూ.22,500 కాజేసిన సైబర్ నేరగాళ్లు

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి మనోజ్‌కుమార్ బ్యాంక్ ఖాతా నుండి సైబర్ నేరగాళ్లు రూ.22,500 బదిలీ చేసుకున్నారు. ఆయన ఫోన్‌కు ఓటీపీ రాగా, గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి నమ్మకంగా అడగడంతో చెప్పాడు. దీంతో క్షణాల్లోనే ఖాతా నుంచి నగదు విత్‌డ్రా అయింది. దీంతో మోసపోయినట్లు గుర్తించిన మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఈ సందర్భంగా రూరల్ సీఐ ముష్క రాజు మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల బారిన పడినట్లు గుర్తిస్తే మొదటి గంటలోనే 1930 నంబర్‌కు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే డబ్బు వెనక్కి వచ్చే అవకాశముంటుందని తెలిపారు.



దాతల ఔదార్యం..

• లైన్‌మెన్‌కు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న యూనియన్ ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం రూరల్ డివిజన్ పమ్మి సెక్షన్‌లో పనిచేస్తూ ప్రమాదానికి గురైన లైన్‌మెన్ పున్నయ్య కుటుంబానికి 1104 యూనియన్ ఆధ్వర్యాన మంగళవారం రూ.1.35లక్షలను ఆయన కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కంపెనీ కార్యదర్శి, అదనపు కార్యదర్శి, జిల్లా, ఖమ్మం రూరల్ డివిజన్ నాయకులు టి.శేషగిరిరావు, పి.సురేష్, ఎస్.వెంకటేశ్వర్లు, జాకీర్ సీతారం, కిరీటా చారి తదితరులు పాల్గొన్నారు.

• విద్యార్థులకు నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ

ఖమ్మంరూరల్: మండలంలోని ఎంవెంకటాయపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఖమ్మంకు చెందిన గ్రేస్ సొసైటీ ఆధ్వర్యాన మంగళవారం బియ్యం, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, కాస్మోటిక్స్‌తో పాటు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యుడు ఆదినారాయణ, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, గ్రేస్ కళాశాల ప్రిన్సిపాల్ వేణు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

• విద్యార్థులకు నాసా కిట్లు..


ఖమ్మం సహకారనగర్: నగరంలోని జమ్మిబండ ప్రాంతంలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులకు మంగళవారం నాసా కిట్లు పంపిణీ చేసినట్లు ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ కన్వీనర్ నర్సింగ్ శ్రీనివాసరావు తెలిపారు. నాసా కాంటెస్ట్ అంతరిక్షంలో ఎలా జీవించాలి అనే అంశంపై ఈ సంవత్సరం థీమ్‌తో వినూత్న ప్రాజెక్టుపై పని చేయడానికి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రాంకీ, ప్రిన్సిపాల్ రేఖ, ఏఓ నరసింహారావు, నాసా స్కూల్ ఇన్‌చార్జ్ అపర్ణ పాల్గొన్నారు.

• రోగులకు దుప్పట్లు, రగ్గులు..

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని వరంగల్ క్రాస్‌రోడ్ లెప్రసీ కాలనీలో ఉంటున్న కుష్టు రోగులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యాన మంగళవారం రగ్గులు, దుప్పట్లను పంపిణీ చేశారు. చలి వాతావరణం నుంచి రక్షణ కోసం వితరణ చేసినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు గెల్లా శ్రీరామ్ డాక్టర్ డీపీ సీరావు, విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, ఎన్ఎంఓ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులకు అంచనాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 25వ డివిజన్ రిక్కాబజార్ నుంచి చర్చి కాంపౌండ్ వరకు రోడ్డు వెడల్పు పనులను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇప్పటికే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్, కమిషనర్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ చేసి నెలలు గడుస్తున్నా.. పనులు ప్రారంభించకపోవడంపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మంగళవారం ఇంజనీరింగ్ అధికారులు 33 అడుగుల వెడల్పుతో నిర్మించనున్న కొత్త రోడ్డుకు సంబంధించిన పనులకు అంచనాలను వేశారు. వీటిని కమిషనర్‌కు అందజేసి త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసు, ఏఈ బాబు, స్థానిక నాయకులు గోల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంలో మంగళవారం రాత్రి డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు

